06ATP27_06ATP27.qxd 10-02-2026 PM 10:07 Page 1



## రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం

అగళి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న బిజెపి నాయకులు

బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల బిజెపి అధిష్టానం మండల పల్లి బసవరాజును నియమించింది. రాష్ట్రస్థాయిలో ప్రధాన పోస్టు దక్కినందుకు అగళి మండల బిజెపి సీనియర్ నాయకులు వీరచిక్కప్ప, బిజెపి మండల కన్వీనర్ విక్టోరియా మహారాణి నాయకులు దొడ్డ రంగేగౌడ్, రవీంద్ర, కృష్ణప్ప, జయలక్ష్మి, హనుమంతరాజు తదితరులు బసవరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు వీర చిక్కప్ప మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీలో కష్టపడి పని చేస్తే ఎంతటి వారికైనా మంచి పదవులు దక్కుతాయి అనడానికి నిదర్శనం, బసవరాజుకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఇవ్వడమే అని తెలిపారు. బసవరాజు సైతం పార్టీ తనపై నమ్మకం ఉంచి మంచి పదవి కట్టబెట్టిందని, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. మండల అధ్యక్షులు విక్టోరియా మాట్లాడుతూ.. బసవరాజు మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌లోని సిల్వర్ వైరు చోరీ

రామగిరి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మండలంలోని పేరూరు డ్యాంలోని దీక్షిత స్కూల్ పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌లోని సిల్వర్ వైరు గుర్తు తెలియని దొంగలు చోరీ చేశారు. దీనిపై స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. స్కూల్ కాంపౌండ్ పక్కనే ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌లోని సిల్వర్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని పోలీసులు దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. రామగిరి ఎస్ఐ ప్రదీప్ రాజు కేసు నమోదు చేశారు.

## తోలుబొమ్మలాట కళాకారుల సమస్యలను పరిష్కరించాలంటూపరిటాలశ్రీరామ్‌కు వినతి

ధర్మవరంటౌన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

తోలు బొమ్మలాట వృత్తికళాకారుల సమస్యలను పరిష్కరించాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరాముకు మంగళవారం విన్నవించారు. ఈ మేరకు అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో తోలుబొమ్మలాట కళాకారులు కండేగంగాదర్, సిండే శ్రీనివాసులు కండే రామాంజినేయులు తులసీరావులు 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు. నాయకులు చీమలరామాంజి. చీమల సూరిలతో పరిటాలశ్రీరామ్ ను కలిసితోలుబొమ్మలాట సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోలు బొమ్మలాట వృత్తికళాకారులు మాట్లాడుతూ... దేశవాప్తంగా తోలుబొమ్మలాట కళకు గుర్తింపు ఉందని, కానీ ఆ కళను నమ్ముకొని అనేక మంది జీవిస్తున్నారన్నారు. అయితే కళాకారుల కుటుంబాలకు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు తోలుబొమ్మలాట వాళ్లకు గతంలో కులం గుర్తింపు లేక వెనుకబడిన తరగతుల ఏ విదమైన జాబితాలో లేక కుల ధృవీకరణ పత్రాలు లేక అనేక సమస్యలను ఎదుర్కొనే వాళ్లమన్నారు. 2008న నుండి 16సం వత్సరాల పాటు నిర్విరామంగా కృషిచేయాలని 2023 మే 20వతేదీ గత రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబరు 08 సీరియల్ నెంబర్ 25గా పరిగణిస్తూ తోలుబొమ్మలాట కళాకారులకు బీసీ(బీ) గా గుర్తిస్తూ వెనుకబడిన జాబితాలోకి చేర్చిందన్నారు. అయితే తెలంగాణ తోలుబొమ్మలాట కళాకారులకు 2020 లో బీసీ(ఏ)గా జాబితాలో చేర్చిందన్నారు. ఇదే విషయాన్ని ఇప్పటి రాష్ట్ర బీసీకమిషన్ చైర్మన్ అంబటి శంకరనారాయణకు తెలియజేశామన్నారు. మన రాష్ట్రంలో కూడా తోలుబొమ్మలాట కళాకారులను తెలంగాణలో మాదిరిగా బీసీ(బీ) జాబితాలో ఉన్న మమ్మలనుబీసీ(ఏ)లోకి మార్చేవిధంగా కృషిచేస్తూ సంచార జాతులలో భాగమైన మమ్మలను మోస్ట్ బ్యాక్వర్ట్ కేస్ట్ కార్పొరేషన్ పరిదిలోకి తీసుకువచ్చేవిధంగా సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని పరిటాలశ్రీరామ్‌ను కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానాల్లో ఉచితంగా కళాకారులకు కళా ప్రదర్శనలు ప్రదర్శించే అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పరిటాల శ్రీరామ ను కోరారు. అదేవిధంగా తోలుబొమ్మలాట కళాకారులకు రూ.10వేలు పింఛన్ ఇప్పించి అర్హులైన కళాకారులకు గుర్తింపు కార్డులు కూడా ఇప్పించాలని తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కళాకారులు పరిటాలశ్రీరామ్‌ను కోరారు. స్పందించిన పరిటాలశ్రీరామ్ మీసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కళాకారుల సమస్యలను పరిష్కరించేలా కృషిచేస్తానని భరోసా ఇచ్చారు.

## 14న మడకశిరలో విగ్రహ ప్రతిష్టాపనకు తరలిరండి

### విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఉపాధ్యక్షుడు కేఈ జయరామప్ప

అమరాపురం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త




ఆహ్వాన కమిటీ ఉపాధ్యక్షుడు

మండలం నుండి మడకశిర నియోజకవర్గ మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14న మడకశిర ఆర్డీవో కార్యాలయం సర్కిల్ నందు దేశ చరిత్రలో మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య విగ్రహావిష్కరణకు అత్యధిక సంఖ్యలో మాల సోదరులు తరలిరావాలని దామోదరం సంజీవయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఉపాధ్యక్షుడు కేఈ జయరామప్ప పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో ప్రాథమిక విద్య, కర్నూలులో అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ పాఠశాలలో,1938లో మున్సిపాలిటీ ఉన్నత పాఠశాల ఎస్.ఎస్.ఎల్.సి పూర్తి చేసి జిల్లా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు, వివిధ హోదాల్లో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించి న్యాయవాదిగా కూడా పనిచేశారు. అనంతరం రాజకీయ రంగ ప్రవేశం చేసి మంత్రిగా అనంతరం ఏఐసిసి అధ్యక్షుడిగా విధులునిర్వహించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా మాల సమాజానికి చెందిన వ్యక్తి దామోదరం సంజీవయ్య ఎంపికైనట్లు, అదేవిధంగా అనేక సంస్కరణలను తీసుకొచ్చారని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల వారికి రిజర్వేషన్ అమలతో పాటు ఉపాధ్యాయ మరియు ఉద్యోగులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభ్యున్నతి కోసం పాటుపడినటువంటి మహనీయుడని ఆయన కొనియాడారు. అలాంటి మహనీయుడి విగ్రహావిష్కరణ రాయలసీమ జిల్లాల్లో ఇక్కడ కూడాలేని విధంగా మడకశిర నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల: 14న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని మడకశిర మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాల సోదరులతో పాటు మడకశిర నియోజకవర్గ ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం ప్రకృతి వ్యవసాయంతో సాధ్యం...

ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయ పై అధ్యయనం చేస్తున్న అంతర్జాతీయ బృందం

ఆరోగ్యమే మహాభాగ్యం ప్రకృతి వ్యవసాయంతో సాధ్యమని సిటీఐఎస్ఓ లక్ష్మ నాయక్ పేర్కొన్నారు ధర్మవరం మండల పరిధిలోని చిగిచెర్ల, వసంతపురం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ విధానాలపై అధ్యయనం చేయడానికి అంతర్జాతీయ పరిశోధక బృందం మంగళవారం సందర్శించారు. సిటీఐఎస్ఓ లక్ష్మ నాయక్ సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ నవీన్ ఆధ్వర్యంలో డా. బ్రునో దోరియన్ (సీనియర్ ఎకనామిస్ట్ క్యారీ లేపాల్ట్ (పీహెచ్‌డీ పరిశోధకురాలు)ఫ్రాన్స్ వారు పాల్గొని ప్రకృతి వ్యవసాయంపై సెమీడైరెక్టివ్ ఇంటర్వ్యూల ద్వారా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఛాంపియన్ ఫార్మర్ సునీత సాగు చేసినా ఏ గ్రేడ్ అరటి మోడల్ అలాగే కెమికల్ ఫార్మర్ హరినాద్ అరటి పొలం ను పరిశీలించారు. ఛాంపియన్ రైతులతో ఎఫ్ఎం టిఆది నారాయణ, ఎఫ్ఎం టి ఉగ్ర నరసింహులు ఇంటర్వ్యూ చేయడం జరిగింది నూతనంగా ప్రకృతి వ్యవసాయం చేపట్టిన రైతులు మరియు రసాయన వ్యవసాయం చేస్తున్న రైతులతో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎం టి నాయక బృందం తో పాటు రైతులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో అధికమవుతున్న ద్విచక్ర వాహనాలు చోరీలు

- మెకానిక్ షాపు ముందు నిలిపిన ద్విచక్రవాహనం చోరీ
- సీసీ కెమెరాల్లో స్పష్టంగా నమోదవుతున్న చోరీ ఘటనలు

ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మెకానిక్ షాపు ముందు నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాన్ని దొంగలించి నడుపుకొంటూ వెలుతున్న దొంగ

ఉరవకొండ పట్టణంలో ఇటీవల ద్విచక్రవాహనాల చోరీలు అధికమవుతున్నాయి. ఈనెల 8వ తేదీన ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో పట్టణ బైపాస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎదురుగా గల మెకానిక్ షాపు ముందు నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దర్జాగా వచ్చి దొంగలించి వాహనాన్ని నడుపుకొంటూ పోవడం అక్కడి సీసీ కెమెరాల్లో నమోదైంది. అదే విధంగా మంగళవారం ఉదయం బైపాస్ రోడ్డు మలుపువద్ద ఒక దుకాణం ముందు నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనం హ్యాండిల్‌కు ఉన్న గ్రిప్పర్లను ఒక దొంగ ఎత్తుకెళ్లాడు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌కు సమీపంలోగల స్వాతి కాంప్లెక్స్ ఆవరణంలో నిలిపి ఉంచిన ద్విచక్రవాహనం గత నెలలో చోరీకు గురైన విషయం తెలిసిందే. అదే తరహాలో గత నెల 21న జాతీయ రహదారిలో రాములమ్మ గుడి పక్కనగల దర్బార్ టీ కేఫ్‌లోకి ప్రవేశించిన దొంగ హుండీలను ఎత్తుకెళ్లిన విషయం విధితమే. వరుస చోరీలతో వ్యాపారులు, ద్విచక్ర వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు దొంగల ఆటకట్టించడానికి చర్యలు చేపట్టాల్సి ఉంది.

## ఫిబ్రవరి12న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాలు పిలుపు

పెనుకొండ ఫిబ్రవరి10 (ప్రభాతవార్త)



రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి

ఈనెల12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని వివిధ ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి. మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు సిఐటియు ,ఏపీ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, యుటిఎఫ్ చేనేత కార్మిక సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెపైన చర్చించడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 12ననిర్వహించే సమ్మెను విజయవతం చేయాలని తెలిపారు.కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ,కొత్త ఉపాధి చట్టం జిరాంజీ రద్దు చేయాలని, అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సిపిఎస్ రద్దు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, సిఐటియు మండల కన్వీనర్ బాబావలి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గంగాధర్, నారాయణ, వెంకటరాముడు, కార్పెంటర్ యూనియన్ నరసింహ, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ బాబమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జబ్బర్, ఆటో యూనియన్ తిప్పన్నా, సీవిల్ సప్లై హమాలి యూనియన్ హనుమంతు, వలి, బాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం కొండా వెంకటేష్, చేనేత కార్మిక సంఘం జింక నాగరాజు మహబూబ్ ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కోటిసుధ

బత్తలపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కోటి సుధ

బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర కమిటీ ఎంపికలో ధర్మవరం నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత నిచ్చి బత్తలపల్లి మండలానికి చెందిన బిజెపి నాయకురాలు, జెడ్పిటిసి కోటి సుధను బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేశారు. ధర్మవరం నియోజకవర్గంలో బిజెపిని పటిష్ట పరచడంలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది.రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా వివిధ విభాగాలకు మహిళా నాయకులను నియమించారు. అందులో భాగంగా బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలానికి చెందిన బిజెపి నాయకురాలు జడ్పిటిసి కోటి సుధను నియమించారు.కురబ సామాజిక వర్గానికి చెందిన కురబ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు కుటుంబానికి మండలంలో ముఖ్యంగా బీసీలలో మంచి పట్టు ఉండడంతో ఆయన సతీమణి కోటి సుధాకు రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించారు.ఈ సందర్భంగా నూతనంగా నియమింపబడిన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కోటి సుధా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిసిథారాజ్,మంత్రి సత్యకుమార్ యాదవ్,రాష్ట్ర బిజెపి కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు,బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్,మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు,లకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి సీనియర్ నాయకుల సూచనలు సలహాలతో ధర్మవరం నియోజకవర్గంలో ముఖ్యంగా మండలంలో పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.తన నియామకానికి కారకులైన జిల్లా, నియోజకవర్గ మండల సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం

గుత్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ఆర్థిక సహాయం అందచేస్తున్న దృశ్యం

మండలంలోని పూలకుంట గ్రామంలో తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులు మనిషా, యశోదలకు తన వంతు కర్తవ్యంగా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బండారు అనిల్ అనే వ్యక్తి ఆర్థిక సహాయం అందజేశాడు. తండ్రి మద్దిలేటి కరోనా సమయంలో మృతిచెందగా, వారి తల్లి మీనాక్షి కిడ్నీ వ్యాధితో మరణించింది. ఈ నేపథ్యంలో మానవత్వంతో ఆ యువకుడు వారికి ఆర్థికంగా చేయూత అందించాడు. ప్రభుత్వం స్పందించి ఆ చిన్నారులకు వసతితో పాటు, విద్య సౌకర్యాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రైల్వే ఉద్యోగులలో మాన్ ఆఫ్ ది మంత్ అవార్డుతో సత్కారం ... డిఆర్ఎం గుప్తా

గుంతకల్ రైల్వే, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



మ్యాన్ ఆఫ్ ద మంత్ అవార్డులు అందజేస్తున్న గుప్తా..

గుంతకల్లు రైల్వే డివిజన్ విభాగం లో విధుల్లో ఉన్నప్పుడు చూపిన అపూర్వ అప్రమత్తత మరియు చురుకుదనాన్ని ఉద్యోగులనకు మాన్ ఆఫ్ ది మంత్ అవార్డుతో సత్కరించిన గుంతకల్ డివిజన్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా వీరిలో ట్రైన్ ఆపరేషన్స్, లోకో పైలట్లు,మరియు అసిస్టెంట్ లోకో పైలట్లు.ఆపరేటింగ్,స్టేషన్ మాస్టర్లు వీరు వెల్డ్ వైఫల్యాలు, తప్పుగా అమర్చిన పాయింట్లు వంటి కీలక భద్రతా సమస్యలను వెంటనే గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందించి సంభవించే ప్రమాదాలను నివారించారు. ఇతర విభాగానికి చెందినవారు. బ్రేక్ బైండింగ్ మరియు బ్రేక్ వ్యాన్ నుండి వేలాడుతున్న లోహపు పలకను గమనించి, వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. పాయింట్స్ మన్ మహేశ్వర్ రెడ్డి అగ్నిప్రమాదాన్ని గుర్తించి యార్డ్ పరిధిలో పొడి గడ్డిలో అగ్ని ప్రమాదాన్ని గుర్తించి, ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకున్నారు. ఆయన సంబంధిత అందరికీ సమాచారం అందించి ఎస్ టి మరియు ఆర్పీఎఫ్ సిబ్బంది సహాయంతో అగ్నిని విజయవంతంగా ఆర్పివేశారు. డీఆర్ఎం ఉద్యోగుల అప్రమత్తత, అంకితభావం మరియు భద్రత పట్ల నిబద్ధతను ప్రశంసిస్తూ, ఈ లక్షణాలను ప్రతిరోజు పనిలో అందరూ అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడివైఎం చంద్రశేఖర్ గుప్తా మరియు సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిలో తృటిలో తప్పిన ఘోర ప్రమాదం..!

- కారును ఢీకొన్న ఐచర్ వాహనం, కారులోని వారందరూ సురక్షితం
- ప్రమాదంలో బాగా దెబ్బతిన్న కారు ముందు భాగం

ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ముందుభాగం మొత్తం దెబ్బతిన్న కారు

పట్టణ బైపాస్ అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో మంగళవారం సాయంత్రం ఐచర్ వాహనం కారును ఢీకొనగా తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. పట్టణానికి చెందిన పాల్తూరు ప్రసాద్ అనేవ్యక్తి తన కారులో డిగ్రీ కళాశాల వైపునకు వెళ్తేందుకు మలుపులో కారును తిప్పుతుండగా ఆ సమయంలో అనంతపురం వైపు నుండి బళ్లారికు వెళుతున్న కరివేపాకు లోడ్‌తో ఉన్న ఐచర్ వాహనం కారును ఢీకొంది. దీంతో కారు ముందుభాగం బాగాదెబ్బతినగా కారులోఉన్న ముగ్గురు వ్యక్తులు ఎలాంటి గాయాలు లేకుండా సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలియగానే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఐచర్ వాహనంతోపాటు కారును పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా జాతీయ రహదారిలో వాహనాల రద్దీ ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిన క్రమంలో బైపాస్ రోడ్డులో రోడ్డు దాటడానికి వాహనదారులు, పాదచారులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. నిత్యం ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయి. పోలీసులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ బడి చదువుతోనే బంగారు భవిష్యత్తు



పోస్టర్లను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

గోరంట్ల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గోరంట్ల మండలంలో జిల్లా కార్యదర్శి మురళి, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ కృష్ణప్ప ఆధ్వర్యంలో మంగళవారం పోస్టర్లను విడుదల చేశారు. మండలంలోని ఎంఆర్‌సి ఆవరణంతో పాటు బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, మల్లాపల్లి ఉన్నత పాఠశాల, పాలసముద్రం ఉన్నత పాఠశాల, మందలపల్లి ఉన్నత పాఠశాల, బూదిలి ఉన్నత పాఠశాల, పులేరు ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మురళి మాట్లాడుతూ బడి అంటే ఉపాధ్యాయులు, విద్యార్థి, నాలుగు గోడలు, సిలబస్, పరీక్షలు, ర్యాంకులు మాత్రమే కాదని బడి చుట్టూ సమాజం ఉందని, భవిష్యత్తులో ఈ బడిలో తయారయ్యే బాలబాలికలు సమాజ అవసరాలు తీర్చగలిగిన వనరులుగా మారాలనేది విద్య యొక్క లక్ష్యమన్నారు. ఆ లక్ష్య సాధన మన చేతుల్లోనే ఉందని కాబట్టి అటువంటి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం ఉపాధ్యాయులందరి బాధ్యతని, భావిభారత పౌరులను సమాజం పట్ల బాధ్యతగా, కుటుంబం పట్ల గౌరవంగా, తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకునే పౌరుడుగా తయారు చేయటం మన బాధ్యతగా భావించి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2026-27 నూతన అకాడమిక్ సంవత్సరం 2026 జూన్ ప్రారంభం కాబోతుందని బడి ఈడు కలిగిన పిల్లలందరూ మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించడం కోసం ఉపాధ్యాయులందరం ప్రత్యేక భాధ్యతలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ బడి పట్ల నమ్మకాన్ని కలిగించే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ బడి నీతి, నిజాయితీగా కులమత బేధం లేకుండా అందరం కలిసి ఉండే సమానత్వ భావం నేర్పిందని, మన భవిష్యత్తుకు భరోసా నిస్తూ మనకి ఆర్థిక శక్తి నిచ్చిందని, మన బిడ్డల్ని తీర్చి దిద్దుకునే అవకాశం ఇచ్చిందన్నారు. ఇప్పుడు అలాంటి బడి బలహీనం కాకుండా బలోపేతం కోసం మనం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ బడిలో ఉన్న సదుపాయాలని పిల్లల తల్లిదండ్రులకు చెప్పి, వారిలో ప్రభుత్వ బడిపై నమ్మకాన్ని కలిగించాలన్నారు. మీ బిడ్డలను బావిభారత పౌరులుగా సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన మనుషులుగా తీర్చిదిద్దుతామనే ఒక భరోసా, నమ్మకాన్ని సమాజానికి కల్పించే పని చేద్దామన్నారు. అందుకోసమే యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు 2026 ఫిబ్రవరి నుండి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఇందులో యూటీఎఫ్ నాయకులు, కార్యకర్తలే కాకుండా ఉపాధ్యాయులందరూ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చాంద్‌బాషా, ప్రధాన కార్యదర్శి నగేష్, మండల గౌరవ అధ్యక్షులు కృష్ణప్రసాద్, కోశాధికారి బి.రామకృష్ణ, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, ఆంజనేయులు, రామాంజనేయులు, కిష్టప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీచిగానిపల్లి లో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

పరిగి ఫిబ్రవరి 10(ప్రభాతవార్త):

పరిగి మండలం బీచిగానిపల్లి గ్రామం లో టీడీపీ మండల కన్వీనర్ ఎస్ ఎన్. గోవిందరెడ్డి మంత్రి సవిత ఆదేశాలమేరకు మంగళవారం సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజా చేసి పనులను ప్రారంభించారు, ఆయన మాట్లాడుతూ సూమారు 99లక్షల రూపాయల తో రాహదారి నిర్మిస్తున్నట్లు నియోజకవర్గ నిధులతో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలాజీ, తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ కార్యక్రమం లో టీడీపీ నాయకులు

## సూర్య ఘర్ యోజన పథకం ఆర్థిక ప్రయోజనాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడును..

ఈ పథకం వినియోగం ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గును పునరుత్పాదక ఇంధన వినియోగం పెరుగును జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్. .



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

కొత్తచెరువు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.

ప్రధానమంత్రి సూర్య ఘర్ విద్యుత్ యోజన పథకం ద్వారా వినియోగదారులకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కి దోహదపడుతుందని కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా, కొత్తచెరువు మండలంలో కేంద్రం వెలుగు ఆఫీస్ నందు ప్రధానమంత్రి సూర్య ఘర్ విద్యుత్ యోజన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ , సూపరింటెండింగ్ ఇంజనీర్ , జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , మరియు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , ఎంపీడీవో కొత్తచెరువు వెలుగు ఆఫీస్ వారి సమక్షంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు, గృహాలపై సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ప్రయోజనాలను వివరించారు. ఈ పథకం ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గడమే కాకుండా పునరుత్పాదక ఇంధన వినియోగం పెరుగుతుందని తెలిపారు.సబ్సిడీ ప్రయోజనలు 1కిజూ 30,000/ 2కిజూ 60,000/ 3కిజూ 78,000/ కలెక్టర్ రైతులు, గృహ వినియోగదారులు మరియు వాణిజ్య వినియోగదారులు ఈ పథకం ద్వారా లభించే సబ్సిడీని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ యోజన ద్వారా వినియోగదారులకు ఆర్థిక లాభాలు చేకూరడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని ఆయన తెలిపారు.జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద ప్రభుత్వ సబ్సిడీని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## గుత్తి కోట డాక్యుమెంటరీ ఫిలిం విడుదల

గుత్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



గుత్తి కోట డాక్యుమెంటరీ చేస్తున్న దృశ్యం

ప్రపంచ వార సత్వ, పర్యాటక ఉత్సవాలు పురస్కరించుకుని గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన కోట డాక్యుమెంటరీ ఫిల్మ్‌ను మంగళవారం మున్సిపల్ కమిషనర్ జబ్బాం మియా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. కోటను పర్యాటకపరంగా అభివృద్ధి పరిచేందుకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. గుత్తి కోట గురించి, కోట ప్రాశస్త్యం గురించి, అభివృద్ధి కోసం గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌చౌదరి చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, నాయకులు గంగాధర్‌కుమార్, హెచ్ఎం జిలాన్, శివకుమార్‌చౌదరి, మున్సిపల్ మేనేజర్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెకు క్షవర వృత్తిదారుల సంఘం మద్దతు



మాట్లాడుతున్న బెలగంటి లక్ష్మీనారాయణ

గుంతకల్లు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ఈనెల 12న తలపెట్టిన దేశవ్యాప్త కార్మిక సమ్మెకు ఏపి క్షవర వృత్తిదారుల సంఘం మద్దతు ప్రకటించింది. మంగళవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆ సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బెలగంటి లక్ష్మీనారాయణ, సూరి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల వినాశకరమైన 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. కోడ్‌ల రద్దు కోరుతూ తలపెట్టిన సమ్మెకు మద్దతు ప్రకటిస్తున్నామని వారు పేర్కొన్నారు.

## గ్రామీణ రహదారులు అభివృద్ధి ధ్యేయంగా రూ.2.60 కోట్లతో బీటి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

మంత్రి సవితమ్మకు రుణపడి ఉంటాం గ్రామాల ప్రజలు

రొద్దం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు

మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మంత్రి సవితమ్మకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి నాయకులు మంగళవారం కుర్లపల్లి గ్రామం నుండి నాగిరెడ్డిపల్లి బూచర్ల వరకు 1 కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి అనంతరం నారనాగేపల్లి గ్రామం నుండి కర్ణాటక ప్రాంతమైన బుగుడూరు సమీప వరకు 1 కోటి 25 లక్షల నిధులతో ఇంకో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మంత్రి సవిత అహర్నిశలు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ నియోజకవర్గం నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో చేయడమే కాకుండా రాష్ట్రంలో ఆరవ స్థానంలో శ్రీ సత్య సాయి జిల్లాలో మూడవ స్థానంలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ఉందని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్తూ ఉందని రాబోవు రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నరహరి మాధవ నాయుడు రామకృష్ణ చిన్నప్పయ్య టైలర్ ఆంజనేయులు నరసింహులు వీరాంజనేయులు ఈసీ హరీష్ శ్రీనాథ్ పవన్ మారెప్ప మంజునాథ్ మహబూబ్ బాషా అది శేషు చంద్రశేఖర్ ఉమాశంకర్ మనోహర్ నాగభూషణ నాగిరెడ్డి సురేష్ నాగ చంద్రమోహన్ రాజు ఈశ్వరయ్య మోలాలి రామాంజనేయులు కాంట్రాక్టర్ రామానాయుడు అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

## - అనారోగ్యంతో బాధపడుతున్న పసిపాప వైద్యం కోసం రూ.7 వేలు సాయం




సేకరించిన మొత్తాన్ని ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణకు అందిస్తున్న కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మానవత్వం చాటారు. కర్నూల్ జిల్లా వెల్దుర్తి మండలానికి చెందిన సురేష్‌కుమార్, పుష్పావతి దంపతుల 10 నెలల వయసుగల పసిపాప స్పైనల్ మస్కులర్ ఆట్రోఫి టైప్ వన్ (కండరాల బలహీనత) అనే వ్యాధితో బాధపడుతోందని అమెకు వైద్యం అందించడానికి సాయం కోరుతూ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన అభ్యర్థనపై స్పందించారు. మంగళవారం కళాశాలలోని అన్ని తరగతుల్లో ఉన్న విద్యార్థులను కలిసి పసి పాప పరిస్థితిని తెలియజేసి 7,000 రూపాయలు విరాళాలు ప్రోగు చేశారు. అనంతరం నగదును కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణకు అందించి ఆయన ద్వారా బాధిత కుటుంబానికి పంపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థుల చొరవను ప్రిన్సిపాల్ అభినందించగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎం.పరమేష్ హర్షం వ్యక్తం చేశారు.

# ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మెన్‌గా ప్యారం కేశవానంద

## - నియోజకవర్గంలో 6 పీఏసీఎస్‌లకు నూతన కమిటీల నియామకం

**ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద

ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోగల 7 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం నూతన కమిటీలను ప్రకటించింది. ఉరవకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఛైర్మెన్‌గా పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్యారం కేశవానంద నియమితులయ్యారు. సభ్యులుగా మండల పరిధిలోని నింబగల్లు గ్రామానికి చెందిన బూదగవి మఠం నాగ ప్రమీళ (లావణ్య), ఉరవకొండ పట్టణానికి చెందిన చేజాల నాగేంద్రప్ప నియమితులయ్యారు. కూడేరు పీఏసీఎస్ ఛైర్మెన్‌గా రామగౌని జయప్ప, సభ్యులుగా పెనకచెర్ల ఎర్రిస్వామి, రాళ్లపల్లి రాజేశ్వరి, ముద్దలాపురం పీఏసీఎస్ ఛైర్మెన్‌గా జెన్నె నారాయణస్వామి, సభ్యులుగా బి.ఈశ్వరయ్య, ఎస్.జయమ్మ, వజ్రకరూరు పీఏసీఎస్ ఛైర్మెన్‌గా షాబై దాదా ఖలంధర్ (వలి), సభ్యులుగా వి.మోహన్, వడ్డే ఆదిలక్ష్మి, కొట్టాలపల్లి పీఏసీఎస్ ఛైర్మెన్‌గా బావికాటి లక్ష్మీనారాయణ, సభ్యులుగా జింకల రామాంజినేయులు, ఎర్రగుడి ధనలక్ష్మి నియమితులయ్యారు. ఆవులెన్న పీఏసీఎస్ ఛైర్మెన్‌గా తగడిషాపు నారాయణస్వామి, సభ్యులుగా మాల ఓబులేసు, ఏకుల ఉమాదేవి, బెలుగుప్ప ఏపీసీఎస్ ఛైర్మెన్‌గా బోయ కంచి రాముడు, సభ్యులుగా నెనావత్ లక్ష్మీబాయి, కురుబ ఈశ్వర్ నియమితులయ్యారు.

# ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరించకుండా ఆర్డీటీను వేధిస్తున్నారు

## - ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సి.ఎం.సిద్ధు

**ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



విలేఖరులతో సి.ఎం.సిద్ధు

ఎస్సీ, ఎస్టీ, బీసీ అట్టడుగు వర్గాల ప్రజలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి కల్పిస్తూ వివిధ రంగాల్లో ప్రోత్సహిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టుకు (ఆర్డీటీ) ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరించకుండా గత 3 సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం, అప్పుడు ఇప్పుడు అంటూ రాష్ట్ర ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తున్నాయని తత్ఫలితంగా నేడు ఆర్డీటీ సేవలు కనుమరుగయ్యే పరిస్థితులు నెలకొన్నాయని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సి.ఎం.సిద్ధు వాపోయారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఉచిత సేవలను కొనసాగించడానికి అవసరమైన విదేశీ విరాళాలను సమీకరించుకోవడానికి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ తప్పనిసరి కాగా కేంద్రం ఉద్దేశపూర్వకంగానే ఆర్డీటీపై అక్కసును వెల్లగక్కుతోందని స్పష్టమౌతోందన్నారు. తాము ప్రధాన మంత్రి మోదీ, హోమం మంత్రి అమిత్‌షాకు విషయాన్ని వివరించామని త్వరలోనే ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ అవుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెప్పి రెండు నెలలు గడిచిపోయినా ఇప్పటివరకు ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ కాలేదన్నారు. దీంతో సంస్థ యాజమాన్యం ఆస్తులను అమ్మకానికి సిద్ధమయ్యారని ఈ పరిస్థితులను నిశితంగా గమనిస్తే ఇకపై ఆర్డీటీ సేవలు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితులు స్పష్టంగా కనబడుతున్నాయన్నారు. ఆర్డీటీ సంస్థ సహకారంతో పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు బాగుపడ్డాయని ఇకపై ఆయా వర్గాలకు తోడ్పాటునందించే సంస్థ సేవలు పూర్తిగా నిలిచిపోనుండటం పూడ్చలేని లోటన్నారు. ఇప్పటికైనా కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు మాట్లాడి ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సి.ఎం.సిద్ధు కోరారు.

# ఎల్వీ ప్రసాద్ విజినరీ కంటి పరీక్షా కేంద్రం ఏర్పాటుకు కృషి

**అమరాపురం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



భవనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు ఎల్వీ ప్రసాద్ కంటి పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటుకు యాజమాన్యం కృషి చేస్తున్నట్లు ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ నిరంజన్, మురళిలు తెలిపారు. అంబేద్కర్ స్మృతి వనం ముందు ఉన్న వీరక్యాతరాయప్ప భవనంలో కంటి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు కు వసతులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరాపురం మండల కేంద్రంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి నేతృత్వంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలియజేశారు. అంతేకాకుండా పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ చదివినటువంటి యువతీ యువకులకు ఎల్వీ ప్రసాద్ కంటి హాస్పిటల్ సంస్థ లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుణేహళ్ళి గురుమూర్తి, ఆయకట్ట సంఘ అధ్యక్షుడు గురు సిద్ధప్ప, మాజీ సర్పంచ్ నిద్రగట్ట శ్రీనివాస్, వీర క్యాతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ-స్ట్రెస్డ్ కాంక్రీట్ స్లీపర్ తయారీ యూనిట్‌ను పరిశీలన.. గుప్తా

**గుంతకల్ రైల్వే ఫిబ్రవరి 10 :ప్రభాత వార్త :**



మంత్రాలయం ప్రీస్ట్రెస్డ్ కాంక్రీట్ స్లీపర్ తయారీ యూనిట్‌ను పరిశీలించిన గుంతకల్ రైల్వే మేనేజర్ గుప్తా

గుంతకల్ డివిజన్ లోని మంత్రాలయం రోడ్ రైల్వే స్టేషన్‌లోని ప్రీస్ట్రెస్డ్ కాంక్రీట్ స్లీపర్ తయారీ యూనిట్‌ను గుంతకల్ రైల్వే డివిజన్ మేనేజర్ చంద్ర శేఖర్ గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న స్టేషన్ పునర్వికాస పనులను కూడా ఆయన సమీక్షించారు. వీరి వెంట రాయచూరు సెక్షన్ డియన్ డి. జగదీష్, మరియు సీనియర్ డీ ఓ యం శ్రవణ్ కుమార్ ప్ మరియు రైల్వే ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# మహిళలలు అభివృద్ధి, ఐక్యతకు నిదర్శనం

## ఉమెన్స్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మమతా గుప్తా

**గుంతకల్ రైల్వే ఫిబ్రవరి 10 : ప్రభాత వార్త :**



రైల్వే మహిళా ఉద్యోగస్తులు

గుంతకల్ డివిజన్ లో రైల్వే మహిళా ఉద్యోగుల కోసం కేరళ లోని అందమైన పర్యాటక ప్రాంతాలైన తేక్కడి, అలెప్పీ, ఎర్నాకుళం, తిరువనంతపురం ప్రాంతాలకు ప్రత్యేక వినోద శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం స్టాఫ్ బెనిఫిట్ ఫండ్ద్వారా ఆరురోజులపాటు ఈకార్యక్రమం నిర్వహించబడు తుందని సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (శీదిళిజూజూవీ) అధ్యక్షురాలు మమతాగుప్తా తెలిపారు. మహిళాసాధికారత మరియు ఉద్యోగుల సంక్షేమ భావనను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలకు చెందిన 38 మంది మహిళా రైల్వే ఉద్యోగులు ఉత్సాహంగా ముందుకు వచ్చి ఈ ఆనందకరమైన మరియు ఉల్లాసభరితమైన ప్రయాణంలో పాల్గొంటున్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (శీదిళిజూజూవీ) అధ్యక్షురాలు మమతాగుప్తా, ఇతరసభ్యులతో కలిసి పాల్గొనేవారిని సాదరం గా వీడ్కోలు పలికారు. వారి హాజరు మరియు ప్రోత్సాహం పాల్గొనేవారికి ప్రత్యేకమైన ఉత్సాహాన్ని నింపి మహిళల అభివృద్ధికి ఉన్న బలమైన మద్దతును ప్రతిబింబించింది. మహిళల అభివృద్ధి, ఐక్యత మరియు పనివ్యక్తిగత జీవన సమతుల్యతకు మద్దతు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ చర్య గుంటకల్ డివిజన్ మహిళా ఉద్యోగులను శక్తివంతం చేయడంలో మరియు అర్థవంతమైన వినోద, అభివృద్ధి అవకాశాల ద్వారా వారి సమగ్ర సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో కొనసాగుతున్న కట్టుబాటుకు గర్వకారణంగా నిలుస్తోందన్నారు.

# గుప్తనిధుల ముఠా అరెస్ట్

**బత్తలపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

గుప్తనిధుల కోసం గుంతలు తవ్వి అందులోనే గుప్తనిధులు తీసుకుంటున్న సమయంలో గ్రామస్తులు పట్టుకొని వారిని పోలీసులకు అప్పగించిన సంఘటన మండలంలోని కట్టకిందపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మవరం పట్టణానికి చెందిన నలుగురు వ్యక్తులు మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో మండలంలోని కట్ట కింద పల్లి గ్రామ సమీపంలోని పాడుబడిన కాటమయ్య స్వామి సమీపంలో గుప్తనిధుల కోసం గుంతల తవ్వి అందులోని గుప్తనిధులను తీసుకునేందుకు ప్రయత్నించారు. ఇది గమనించిన కొందరు గ్రామస్తులు గుప్తనిధుల కోసం తవ్వకాలు సాగించిన ధర్మవరం పట్టణానికి చెందిన బసినేని సత్య నారాయణ సత్తి, గాజుల హరి కృష్ణ , మీసా శ్రీనివాసులు, బీరె రమేష్, అను వారిని పట్టుకొని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ సోమశేఖనర్ తన సిబ్బందితో గ్రామానికి చేరుకుని నిందితులనుఅరెస్టు చేసి వారి వద్ద నుండి రెండు మోటార్ సైకిళ్ల ను, ఒక గడారును, ఒక పార ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందుదలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మేనల్లుడు దేవినేని ధర్మ తేజ జన్మదిన వేడుకలు

## - నియోజకవర్గ వ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానం, సేవా కార్యక్రమాలు

**కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**




ప్రజా వేదికలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ధర్మ తేజ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం.

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు దేవినేని ధర్మ తేజ జన్మదిన వేడుకలు మంగళవారం టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణ దుర్గం పట్టణంలోని ప్రజా వేదికలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండలకన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, సింగిల్ విండో అధ్యక్షులు మల్లేపల్లి నారాయణ తదితరులు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలకు అండదండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్నిమండలాలు, గ్రామాల్లో కేక్‌కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు, శివస్వాములకు అన్నదానం, పలు సేవా కార్యక్రమాలు చేపట్టి మానవతా సందేశాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ళ వెంకటేశులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు డిష్ మురళి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తలారి గౌతమి, పార్లమెంట్ కార్యదర్శి షామీర్, జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్, సింగిల్ విండో అధ్యక్షుడు మల్లేపల్లి నారాయణ, సర్పంచులు బొజ్జన్న, లాల్ కృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు అబ్దుల్ రహిమాన్, గౌని శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పాలబండ్ల హనుమంతరెడ్డి, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృష్ణమోహన్, కొల్లాపూరి, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, కామక్కపల్లి నాగరాజు, దొణస్వామి, మంజునాథ్ రెడ్డి, శ్రీనివాసులు, ఒంటిమిద్ది సత్తి, కొండాపురం పవన్, ఊటంకి రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ కోడిపల్లి రామాంజనేయులు, వడ్డే నాగరాజు, భార్గవ్, కునే సాయినాథ్, ఆయా మండలాలలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సి,డిగ్రేడ్ విద్యార్థులను రెసిడెన్షియల్‌లో చేరిక

**బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



విద్యార్థులను రెసిడెన్షియల్లో చేర్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలంలోని పదవ తరగతిలో సిడి గ్రేడ్ విద్యార్థులను ప్రభుత్వ నిబంధన మేరకు రెసిడెన్షియల్లో చేర్పించడంలో భాగంగా మంగళవారం బ్రహ్మసముద్రం కస్తూరిబా పాఠశాలయందు పదిమందివిద్యార్థులను మండలవిద్యాశాఖఅధికారి కృష్ణా నాయక్ ఓబులపతి, పాలవెంకటాపురం ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఎంఆర్‌సిసిబ్బంది విద్యార్థులను కేజీబీవీలు చేర్పించారు.

# పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ

**బత్తలపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**




ఏఎస్ఐకి ప్రశంసా పత్రం అందజేస్తున్న జిల్లా ఎస్పీ

పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా నూరవ జన్మదినోత్సవాల సందర్భంగా విధులు నిర్వర్తించిన పలువురు పోలీసులకు జిల్లా ఎస్పి సతీష్ కుమార్ ప్రశంసా పత్రాలు అందజేశారు. మంగళవారం జిల్లా ఎస్పీ అనంతపురం వెళుతూ మార్గమధ్యంలో బత్తలపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విధులను అంకితభావంతో నిర్వర్తించినప్పుడే గౌరవం దక్కుతుందన్నారు. అనంతరం పలువురు పోలీసులకు అందజేయాల్సిన ప్రశంసాపత్రాలను పేరుపేరునా పిలిచి ప్రశంసాపత్రాలను ఎస్పీ అందజేశారు. పుట్టపర్తి సత్యసాయి బాబా జన్మదినోత్సవాల సందర్భంగా బత్తలపల్లి పోలీస్ స్టేషన్ నుండి బందోబస్తుగా వెళ్లిన పలువురు పోలీసులు తమ విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై సోమశేఖర్ ఏఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శివరాత్రి పూజలలో పాల్గొనాలని ఎంపీ బి.కె పార్థసారథికి ఆహ్వానం

**పెనుకొండ ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త)**

మహాశివరాత్రి సందర్భంగా పెనుకొండ పట్టణంలోని శ్రీ ఐముక్తేశ్వర స్వామి దేవాలయం, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం నందు మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని హిందూపురం పార్లమెంట్ సభ్యులుబి కె పార్థసారథి ని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను ఎంపీ బి.కె పార్థసారథి అల్లుడు శశి భూషణ్ పటేల్ ను పెనుకొండ పట్టణంలోని పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో దేవాలయ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కన్నాస్వామి, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# 2026-27 బడ్జెట్‌లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ.8000 కోట్లు కేటాయించాలి

## రాయలసీమ విద్యావంతుల వేదిక అధ్యక్షులు రాజశేఖర్

**పెనుకొండ ఫిబ్రవరి 10 ( ప్రభాతవార్త)**




రాయలసీమ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు రాజశేఖర్

ప్రభుత్వం 20262027 బడ్జెట్ లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ.8000 కోట్లు కేటాయించాలని రాయలసీమ విద్యావంతుల వేదిక అధ్యక్షులు రాజశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన ఓ ప్రకటన పత్రికలకు విడుదల చేశారు. ఈ ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ రాయలసీమ వ్యవసాయం పై ఆధారపడ్డ ప్రాంతం,అయితే సాగునీటి వనరుల లోపం కారణంగా సుదీర్ఘకాలం పాటు వెనుకబడి వుంది. ఈ పరిస్థితిని మార్చాలనే లక్ష్యంతో 40 సంవత్సరాలక్రితం వ్యవసాయాభివృద్ధికి ఎస్. ఆర్. బి . సి , తెలుగుగంగ , గాలేరునగరి, హంద్రీ నీవా అనే నాలుగు ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులద్వారా సీమలోని నాలుగు జిల్లాల్లో 14 లక్షల కొత్త ఆయకట్టు అభివృద్ధి, 2 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేయాలనీ లక్ష్యంగా పెట్టుకున్నారు. నేటికీ 20 శాతం ఆయకట్టుకు కూడా నీరివ్వలేని పరిస్థితి కొనసాగుతోంది. దీనికి కారణం ఆయకట్టుకు నీరు అందించే డిస్ట్రిబ్యూటరీలు, పంట కాలువలు నిర్మించక పోవడం,ప్రధాన కాలువల సామర్థ్యాన్ని అభివృద్ధి చేయక పోవడం అనిచెప్పవచ్చు. ప్రభుత్వ అంచనాల ప్రకార సీమలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి , ఆధునికీకరణకు రూ.60 కోట్లు అవసరం ఉందన్నారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత పదిసంవత్సరాల్లో (20142024) రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసింది 15,078 కోట్లు . అంటే సంవత్సరానికి సగటున రూ.1508 కోట్లు మాత్రమే . మొత్తం రాష్ట్రంలోని వ్యవసాయయోగ్యమైన భూమిలో రాయలసీమ వాటా 42 వుంది. ప్రస్తుతం ప్రాజెక్ట ఖర్చులు పెరుగుతున్నాయి కాబట్టి రాబోయే బడ్జెట్ లో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు రూ.8000 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని కోరుతున్నాము. బడ్జెట్ లో సీమలోని కీలక ప్రాజెక్టులన్నింటికీ ప్రత్యేక నిధులు కేటాయింపులు చేయాలనీ కోరుతున్నాము అన్నారు. రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధి అనేది కేవలం ఒక ప్రాంత సమస్య కాదు. రాష్ట్ర వ్యవసాయ భద్రత , ప్రాంతీయ సమతుల్యతను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ లో తగినవిధంగా నిర్ణయాలు తీసుకుంటారని ఆశిస్తున్నాము అన్నారు.

# పెండింగ్ బకాయిలు త్వరగా విడుదలయ్యేలా చూడండి

**ధర్మవరంటౌన్ పిబ్రవరి 10 ప్రభాతవార్త**



బీజేపీనాయకుడు హరీశ్ బాబుకు వినతిపత్రం అందజేస్తున్న ప్రైవేటు డిగ్రీకళాశాలల ప్రిన్సిపాళ్లు

పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను ప్రభుత్వం నుండి త్వరగా విడుదలయ్యేలా చూడాలని ప్రైవేటు డిగ్రీకళాశాలల సంఘం నాయకులు నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబుకు మంగళవారం స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రైవేటు డిగ్రీకళాశాలల ప్రిన్సిపాళ్లు మాట్లాడుతూ...202324, 202425, 2025 26 విద్యాసంవత్సరాలకు సంబంధించి కేవలం టర్మ్‌ఫీజును విడుదల కావడంజరిగిందని, గత 18 నెలలుగా రియంబర్స్ మెంట్ రాకపోయినా ప్రభుత్వ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సహకారాన్ని అందించడంజరిగిందన్నారు. ప్రభుత్వం ఫీజులను కళాశాలల ఖాతాలకే జమచేస్తామని చెప్పినందు వల్ల విద్యార్థుల నుండి తాము ఫీజులు వసూలు చేయలేదన్నారు. అప్పులు చేసి అధ్యాపకుల జీతాలు చెల్లించామని ఇప్పుడు అప్పులు కూడా పుట్టని స్థితి ఉందన్నారు. కావున వీలైనంతత్వరగా బకాయిలను విడుదల చేసి విద్యావ్యవస్థను కాపాడాలని వారు కోరారు. ఈ విషయాన్ని మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హరీశ్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ పణికుమార్, శ్రీనివాస డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ ముసల్ రెడ్డి, వివేకానంద డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ హర్షవర్ధన్, సత్యకృప కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున, పద్మావతి మహిళా డిగ్రీ కళాశా లప్రిన్సిపల్ మల్లికార్జున పాల్గొన్నారు.

# వృద్ధ, చిన్న పిల్లల అనాథాశ్రమాల్లో అన్నదానం

## - యేళ్ల పునీత్ చౌదరి జన్మదినం సందర్భంగా సామాజిక సేవ

**ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



అనాథ పిల్లల ఆశ్రమంలో భోజనం అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణంలోని విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమం, రాజమ్మ ప్రేమ్ బంధన్ చిన్న పిల్లల అనాథాశ్రమంలో మంగళవారం రాత్రి విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు యేళ్ళ హరి అన్నదానం నిర్వహించారు. తన కుమారుడు యేళ్ళ పునీత్ చౌదరి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయా ఆశ్రమాల్లోని వృద్ధులు, పిల్లలకు విందు భోజనం ఏర్పాటు చేశారు. జన్మదినం పేరుతో వృథాగా డబ్బులు ఖర్చు పెట్టకుండా తోటి మనుషులకు చేతనైనంత సేవ చేయాలన్న ఉద్దేశంతోనే అన్నదాన కార్యక్రమం నిర్వహించామని యేళ్ళ హరి తెలిపారు.

# గురుకుల ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

## - డా॥బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞానప్రసూన

**ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞానప్రసూన

ఉరవకొండ పట్టణంలోని డా॥బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అర్హత కల్గిన విద్యార్థులు ఈనెల 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని గురుకులం ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞానప్రసూన కోరారు. మంగళవారం ప్రిన్సిపాల్ స్థానిక విలేఖరులతో మాట్లాడారు. 4, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులు 5వ తరగతి, ఇంటర్ మోదటి సంవత్సరంలో ప్రవేశాలకు అర్హత పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ వివరించారు.

# 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

## - ఏపీ కౌలు రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేష్

**ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



కరపత్రాలను విడుదల చేస్తున్న ఏపీ కౌలు రైతు సంఘం నాయకులు

ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దామని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని చిన్నముష్టూరు, పెద్దముష్టూరు, మోపిడి గ్రామాల్లో కౌలు రైతులతో కలిసి సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా పెద్దముష్టూరు వెంకటేష్ మాట్లాడుతూ కౌలు రైతులకు అన్ని సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూడాలని, అన్నదాత సుఖీభవ, నూతన కౌలు చట్టాన్ని చేయాలని, బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలని సమె్మ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల నాయకులు సుంకన్న, హరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సాధించాలన్న పట్టుదల, కృషి లక్ష్యానికి చేరువ చేస్తుంది

## - జేవీవీ రాష్ట్ర కార్యదర్శి డా॥ఎస్.హరిప్రసాద్ యాదవ్

## -10వ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు

**ఉరవకొండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జేవీవీ రాష్ట్ర కార్యదర్శి డా॥హరిప్రసాద్ యాదవ్

సాధించాలన్న పట్టుదల, నిరంతర కృషి లక్ష్యానికి చేరువ చేస్తుందని ఈ విషయాన్ని విద్యార్థులు దృష్టిలో పెట్టుకోవాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా॥ఎస్.హరిప్రసాద్ యాదవ్ అన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో



హాజరైన విద్యార్థులు

ఆందోళన, వత్తిడిను అధిగమించడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డా॥ఎస్.హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో జీవితంలో విజయం సాధించాలంటే చదువు ఎంతో అవసరమన్నారు. బట్టీ చదువులకు స్వస్తి చెప్పి ఏదైనా అంశాన్ని ఏకాగ్రతతో అర్థం చేసుకొని చదివితే అది జీవితాంతం గుర్తుండి పోతుందన్నారు. ముఖ్యంగా పరీక్ష హాల్‌లోకి వెళ్లిన తరువాత టెక్షన్‌కు లోను కాకుండా ప్రశ్నాపత్రాన్ని పూర్తి చదివి అర్థం చేసుకున్నాక ముందు మనకు తెలిసిన ప్రశ్నలకు సమాధాన ం రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఏ విద్యార్థికైనా 10వ తరగతి అనేది కీలక దశ అని ఇందులో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే అనేక అవకాశాలు అందిపుచ్చుకొని రాణించడానికి వీలుంటుందని వివరించారు.

# పాఠశాలకు గైరహాజరవుతున్న విద్యార్థిని ఒప్పించి పాఠశాలకు వెళ్లేలా చర్యలు.. జిల్లా కలెక్టర్



పదవ తరగతి విద్యార్థిని సాయి సురేఖ పాఠశాలకు వెళ్లేలా సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్.

**కొత్తచెరువు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.**

కొత్తచెరువు మండలం బండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతూ పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థిని కుమారి ఇ. సాయి సురేఖను పుట్టపర్తి మండలం మామిళ్లకుంట క్రాస్ లోని వారి ఇంటి వద్ద జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ మంగళవారం సందర్శించి వారి తల్లిదండ్రులతో మరియు విద్యార్థినితో మాట్లాడి నెల రోజులపాటు అనగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యేంతవరకు కేజీబీవీ, జగరాజుపల్లి హాస్టల్ లో చేర్పించడానికి విద్యార్థిని మరియు వారి తల్లిదండ్రులని ఒప్పించి అమ్మాయిని వెంటనే కేజీబీవీ హాస్టల్ లో చేర్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని డీఈవో జి కృష్ణప్ప , ఎంఈఓ లు జయచంద్ర సోమశేఖర్ నాయుడు లను ఆదేశించారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ వివిధ కారణాలతో పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను సమీపములోని హాస్టల్లో చేర్పించి వారికి ఈ నెల రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

